వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 24 ఆగష్టు 2025

## గోవిందా.. గోవిందా.. గోవిందా..

**వేంపల్లి ఆగష్టు 23 ప్రభాతవార్త**

గోవిందా గోవిందా గోవిందా అంటూ భక్తులు ఆంజనేయ స్వామి కు తన కోరికలు తీర్చుకుంటూ అధిక సంఖ్య లో భక్తులు పాల్గున్నారు. చివరి శ్రావణ మాసం కావడంతో శనివారం చక్రాయపేట గండి క్షేత్రం శ్రీవీరాంజనేయ స్వామికి దేవస్థానానికి పోటెత్తిన భక్తులు. శ్రీవీరాంజనేయ స్వామి వారికీ ఏకాంతంగా పంచామృతాభిషేకం నిర్వహించిన ఆలయ అర్చకులు కేసరి స్వామి, రాజా స్వాములు. కుంభ హారతి, నక్షత్ర హారతి, మహమంగళ హరతులు ఇచ్చిన అర్చకులు. శనివారం సాయంత్రం స్వామి వారికి ఊరేగించారు.



## సత్తాచాటిన చెంబకూరు వాసి

**రామసముద్రం ఆగస్టు 23 ప్రభాతవార్త**



రామసముద్రం మండలం చెంబకూరు గ్రామంలోని రాజులు వీధికి చెందిన రహమతుల్లా కుమార్తె పఠాన్ అప్సనా బేగం డి. ఎస్సి ఉద్యోగానికి ఎంపికయ్యారు. వీరి తండ్రి రహమతుల్లా మాట్లాడుతూ అప్సనా బేగం చెంబకూరు ప్రభుత్వ పాఠశాల విద్యాబ్యాసం చేశారని ఇంటర్ జవహర్ నవోదయ విద్యాలయం వలసపల్లె అభ్యశించారని టీచర్ కోచింగ్ శ్రీ విజ్ఞాన్ కోచింగ్ సెంటర్ పుంగనూరు లో చేర్పించడం జరిగిందన్నారు. డి ఎస్సి 2025 లో టెట్ పరీక్షలో 133.7 క్వాలిపై అయ్యారని డి ఎస్సి 85.63వచ్చాయని తెలిపారు. తన కుమార్తె టీచర్ అవ్వడం చాలా సంతోషం గా ఉందన్నారు.కుటుంబ సభ్యులు రహమతుల్లా వెంకటేష్ ఆనందానికి అవదులులేవు .

స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్రలో

# అధికారులందరూ భాగస్వాములు కావాలి



ర్యాలీ ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ భావన



డ్రైనేజీలో పూడికతీత పనులు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్,

**రాజంపేట, ఆగస్టు23 ప్రభాతవార్త :**

స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చినందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ఆరోగ్యంగా ఉండేందుకు పాటుపడాలని రాజంపేట సబ్ కలెక్టర్ భావన పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీని జెండా ఊపి ఆమె ప్రారంభించారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపాలిటీలో పలుచోట్ల డ్రైనేజీ కాలువలు పూడికతీత పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులకు మున్సిపాలిటీలో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ సహదేవరెడ్డి, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రావణమాసం చివరి శనివారం వెల్లాలలో ప్రత్యేక పూజలు

**రాజుపాలెం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో శ్రావణమాసం చివరి శనివారం కావడంతో శ్రీ సంజీవరాయ స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి, భీమ లింగేశ్వర స్వామి ఆలయాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలవిరాట్ శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీదేవి భూదేవి సమీతుడై ప్రత్యేక రథంపై క్షేత్రంలోని మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తుల భజనలు చేస్తూ కీర్తనలు ఆలపిస్తూ గోవింద నామస్మరణ మధ్య వైభవంగా సాగినది. బనగానపల్లెకు చెందిన మేటి శ్రీరాములు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్వామివారికి రూ.20116లు నగదును ఈవో వెంకటరమణకు విరాళమును అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ జి.ఎల్ నారాయణ రెడ్డి, సుబ్బిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామిత్వపై జిల్లా పంచాయతీ అధికారిణి సమీక్ష



**సిద్దవటం ఆగస్టు 23 ప్రభాతవార్త**

సిద్దవటం మండల పరిషత్ సభా భవనం నందు శనివారం ఇండ్ల స్థలాలపై ఆస్థి హక్కుకల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వమిత్వ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా పంచాయతీ అధికారిణి రాజ్యలక్ష్మి తెలిపారు. సభా భవనంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , సర్వేయర్లతో సౌమత్వ పై సమీక్షించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సౌమత్వలో కడప జిల్లా 4వ స్థానంలో ఉందని జిల్లాలోని 250 రెవిన్యూ గ్రామాలలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలోని అధికారులు సౌమత్వకు సంబందించి గ్రూపులు తయారు చేయాలని ఆదేశించామన్నారు. సిద్దవటం మండలంలోని 10 రెవిన్యూ గ్రామాలలో ఈ కార్యక్రమం జరుగుతుందని గ్రామ నత్తం స్థలాల్లో ప్రజలు నిర్మించుకున్న ఇండ్లకు హక్కులు ఉండవని హక్కులు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ రమణా రెడ్డి, డిఎల్పీఓ విజయ్ భాస్కర్, ఈఓపిఆర్డీ మెహెతాబ్ యాస్మిన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు

## డాక్యుమెంట్ల ధృవీకరణకు హాజరుకావాలి

**జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్**

**కడప, ఆగస్టు 23, ప్రభాతవార్త :**



కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు 25వ తేదీ, 26 వ తేదీల్లో ఉదయం 9 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో హాజరుకావాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత డిసెంబర్, జనవరి నెలలలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం (డి.టి.సి)లో నిర్వహించిన కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరైన అభ్యర్థుల్లో, సివిల్, ఏపిఎస్పి విభాగాల్లో ఎస్సిటి పిసిలుగా తుది రాత పరీక్షలో ఎంపికైన పురుష, మహిళా అభ్యర్థులు, 25 వ తేదీ సోమవారం, 26 వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు సంబంధించిన డాక్యుమెంట్లు తీసుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో హాజరుకావాలని ఎస్పీ తెలిపారు. 25న హాల్‌టికెట్ నెంబర్ 4001160 - 4206930 అభ్యర్థులు హాజ రు కావాలని, 26 4214369 - 4504602 అభ్యర్థులు హాజరు కావాలన్నారు.

**అభ్యర్థులు తీసుకురావలసిన ధృవీకరణ పత్రాలు :**

అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్పుడు అప్లికేషనుతో జతపర్చిన ధృవీకరణ పత్రాలు అన్నియు ఒరిజినల్ సర్టిఫికెట్స్. పై అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, ఇటీవల తీయించిన ఆరు పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలతో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. తదుపరి హాజరైన అభ్యర్థి అటెస్టేషన్ ఫారం నందు పూర్తి వివరాలు పొందుపరిచిన తర్వాత గెజిటెడ్ అధికారితో ధృవీకరణ చేయంచడం తప్పనిసరి అని తెలిపారు.

## 1098 గురించి అవగాహన



**పెండ్లిమర్రి, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి కేజీబీవీ పాఠశాలలో చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఏదైనా సమస్యలు ఎదురైనప్పుడు 1098కి కాల్ చేయాలని అలాగే పిల్లలకు తల్లిదండ్రులు కానీ, బంధువులు కానీ బాల్య వివాహం చేయదలిస్తే అలాంటి సమాచారం 1098కి తెలపాలని స్కూలు హెచ్ఎం సరస్వతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శంషాద్, కల్పన, భాగ్యలత, ఐసీపీఎస్ నందు సోషల్ వర్కర్‌గా పనిచేస్తున్న లక్ష్మిప్రసన్న, పెండ్లిమర్రి మహిళా పోలీసు సుగుణ, కార్యకర్తలు, స్కూలు టీచర్లు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో మైనారిటీలకు అండగా ఉంటా

**టిడిపి ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు**



రాజంపేట మైనార్టీ నేతలతో టిడిపి ఇన్చార్జి జగన్మోహన్ రాజు

**రాజంపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త**

నియోజవర్గంలో మైనార్టీ సోదరుల సంక్షేమానికి కృషి చేస్తానని, అండగా నిలబడతానని తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి జగన్మోహన్ రాజు హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఇన్చార్జిగా ఎన్నికైన సందర్భంగా రాజంపేట పట్టణంలోని మైనార్టీ నేతలు శనివారం ఆయన కార్యాలయానికి వచ్చి ఘనంగా సన్మానించారు. జగన్మోహన్ రాజుకు అల్లా మంచి జీవితాన్ని ఆకాంక్షిస్తూ దువా చేశారు. సందర్భంగా జగన్మోహన్ రాజుతో మైనార్టీ నిధులు కేక్ కట్ చేయించారు. శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైనార్టీల సమస్యలు తీర్చేందుకు తాను కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం కూడా మైనార్టీలకు అన్ని విషయాలలోనూ అండగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా మైనార్టీలకు ప్రభుత్వంతోపాటు తాను కూడా అండగా ఉంటానని, అందరం కలిసి రాజంపేట అభివృద్ధి చేసుకుందామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష, ఆల్ బ్రదర్ మసీద్ ముత్తవల్లి, షేక్ ఐనాతుళ్ళ, నజీర్ భాష, అన్వర్ భాష, కమల్ భాష, మసీద్ గురు మోలా గారు, మహమ్మద్ షరీఫ్, షేక్ ఫయాజ్, చాంద్ బాషా, జానీ భాష, మోలానా, మక్బుల్ భాష, మస్తాన్ సాబ్, చిన్న మస్తాన్, మోలా, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతతోనే చక్కని ఆరోగ్యం



ప్రాంగణంలో శుభ్రం చేస్తున్న ఎన్సిసి విద్యార్థులు.

**చిట్వేలి, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

నివాస పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనారోగ్య సమస్యలను నివారించి, చక్కని ఆరోగ్యాన్ని పొందవచ్చని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని వర్షాకాలం పరిశుభ్రత నినాదంతో చేపట్టారు. దుర్గరాజు మాట్లాడుతూ నివాస పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. దోమల వృద్ధికి అడ్డుకట్ట వేసి వాటి ద్వారా వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులను నివారించాలని జాగ్రత్తలు సూచించారు. భోజనం చేసే ముందు చేతులను పరిశుభ్రంగా శుభ్రం చేసుకోవాలని వీలైనంతవరకు శుద్ధ నీటిని, వేడి నీటిని తాగాలని పిల్లలకు సూచించారు. ఎన్సిసి విద్యార్థులచే పాఠశాల ప్రాంగణంలో శుభ్రం చేయించారు. విద్యార్థులచే పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించి,అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణ, నవీన్ కుమార్ శివ నారాయణ, సుభాష్ చంద్రబోస్, శిల్పకళ , కళావతి, సుహాసిని,గీతారాణి సుజాత, చిన్న బాబు,నాగమణి రఫీ మొదలగు ఉపాధ్యాయులతో పాటు పాఠశాల విద్యార్థులు, ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై అవగాహన

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు పట్టణంలోని ఎస్‌కేఎస్‌సీ డిగ్రీ కాలేజీలో శనివారం జిల్లా ఎస్పీ మరియు ప్రొద్దుటూరు డీఎస్పీ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు ట్రాఫిక్ సీఐ రాజగోపాల్, 2వ పట్టణ ఎస్సై రాఘవేంద్రరెడ్డి మరియు శక్తి టీం సభ్యులు, విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తి యాప్, డయల్ 100, 112, 181, 1098, 1930, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, మత్తుపదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పిచారు. విద్యార్తులతో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేయించి ఉపయోగించే విధానాన్ని తెలిఏపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ముగిసిన రత్నాచల అంజన్నకు శ్రావణమాస విశేష పూజలు

**చివరి వారం జన సందోహంగా తరలి వచ్చిన భక్తులు**





**పులివెందుల, ఆగస్ట్ 23, ప్రభాతవార్త:**

నియోజకవర్గ పరిధిలోని వేముల మండలం కణం కింద కొట్టాల గ్రామ సమీపంలోని కదిరి ఘాట్ నందు వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో మొదటి శ్రావణమాసాన్ని పురస్కరించుకొని చివరి శనివారం స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు.ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ఆకు పూజలు, ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత శాస్త్రీయంగా నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా నిరాదరణకు గురైన ఈ ఆలయంలో మళ్లీ ఈ శ్రావణమాసంలో ప్రారంభం కావడం ఐదు వారాల పాటు ప్రతి శనివారం వైభవంగా జరగడంతో వ కణం కింద కొట్టాలపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.చివరి శ్రావణమాస శనివారాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు.అలాగే పలువురు మహిళలు అన్నప్రసాద తయారీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.గుడి ఆవరణలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.పులివెందుల చుట్టుపక్కల గ్రామానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తరించారు.

## అధైర్య పడకండి....అండగా నేను ఉన్నా

**పులివెందుల, ఆగస్ట్ 23, ప్రభాత వార్త:**



అధైర్య పడకండి మీకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాననీ , ఏ అన్యాయం జరిగిన న్యాయ పోరాటంతో ఎదుర్కొందాం అని మీకు సమస్య అంటే మీ సమస్య ముందు నేను ఉంటానని ,మీ సమస్యలు ఎప్పుడైనా నాతో చెప్పాలనీ మళ్ళీ వచ్చేది మన ప్రభుత్వం అని ప్రజా దర్బార్ లో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. శనివారం జగన్ క్యాంప్ కార్యాలయం నందు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ప్రజా దర్బారు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆయనని కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు.దీనికి ఆయన స్పందిస్తూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు మీ కోసం పోరాటం చేసేదానికి సిద్దంగా ఉన్నానని వారికి భరోసా ఇచ్చారు. ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డినీ నల్లపురెడ్డి పల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బలరామిరెడ్డి కలిశారు. చక్రాయపేట మండలంలోని గండి క్షేత్రంను శ్రావణ మాసం సందర్భంగా ఆంజనేయ స్వామినీ ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ పాలక మండలి సభ్యులు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు.అనంతరం అంజన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేముల మండలం వేల్పుల గ్రామంలోని రామలింగారెడ్డి( వేల్పుల రాము )ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జడ్పీటీసీ ఉపఎన్నిక ప్రచారం చేస్తున్న సమయంలో నల్లగొండువారి పల్లి గ్రామం వద్ద టీడీపీ వర్గీయులు చేసిన దాడిలో గాయపడి బెంగళూరు లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో రాము ఇంటికి వెళ్లి రాము తల్లినీ మరియు కుటుంబ సభ్యులను పరామ ర్శించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ,మండల ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమాలు సందర్శన



**పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 23ప్రభాతవార్త:**

స్థానిక మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న రెండు బ్లెస్డ్ బ్రయాన్ ( ఆడపిల్లలు)( మగ పిల్లల) అనాధాశ్రమాలు బద్వేల్ కోర్టు సివిల్ జడ్జ్ ( సీనియర్ డివిజన్) పద్మశ్రీ ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టు వారి ఆదేశాల మేరకు శనివారం సందర్శించారు. అక్కడ ఉన్న అనాధ పిల్లలతో ముచ్చటించారు. వారికి అందుతున్న సౌకర్యాలు వారి విద్యల గురించి విచారణ చేసి తల్లిదండ్రులు లేని మీరు మంచిగా చదివి మంచి స్థాయికి రావాలని ఆశీర్వదించారు. మొత్తం అనాధాశ్రమాన్ని తిరిగి ఏవైనా లోటు పాటలు ఉన్నాయేమో అని చెప్పి యజమాన్యాని అడిగి కనుక్కొని పిల్లలకు వీరు అందిస్తున్న సౌకర్యాలను గాని, వసతి, భోజనాన్ని పరిశీలించి చూసిన పిమ్మట సంతృప్తిని వ్యక్తం చేస్తూ కొన్ని మార్పులను చేర్పులను సూచించారు. మదర్ థెరెసా ఫౌండేషన్ చైర్మన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డిని, ఓఎల్ఎఫ్ ప్రధానోపాధ్యాయురాలు ఆరోగ్య రాణిని, మేనేజింగ్ ట్రస్టీ గిరి ప్రణీత్ రెడ్డి ని, పిల్లలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ అమితారెడ్డిని అనాధ విద్యార్థులకు సేవలందిస్తున్నందుకు గాను అభినందించారు. పోలీస్ డిపార్ట్మెంట్ వారికి రాత్రిపూట ఒక కన్నేసి ఉంచమని ఆదేశించారు.

## కాంట్రాక్టర్లు అధైర్య పడవద్దు



ఓబులవారిపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో జరిగిన కాంట్రాక్టర్ పనులకు సంబంధించిన నిధులు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ విప్పు మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు సూచించారు. శనివారం ఓబులవారిపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశమై రైతులకు సంబంధించిన మినీ గోకులం షెడ్లు అలాగే లింకు రోడ్లు సిసి రోడ్లకు సంబంధించి గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన పనులకు గాను కాంట్రాక్టర్లు నష్టపోకుండా పెండింగ్ లో ఉన్న నిధులను వారి వారి పనులకు కేటాయించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ లు నిర్ణయం తీసుకొని కాంట్రాక్టర్లకు అండగా ఉండటం అధైర్య పడవద్దు అంటూ వారు. భరోసా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ఎంపీడీవో మర్రెడ్డి వివిధ శాఖల అధికారులు ఉపాధి హామీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మంచి దిగుబడులు పొందవచ్చు

లక్కిరెడ్డిపల్లి; ఆగస్టు 23, ప్రభాత వార్త



ప్రతి పంటకు డీఏపీ చల్లకుండా లిక్విడ్ తో స్ప్రే చేస్తే మంచి దిగుబడులు పొందవచ్చు అని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ పేర్కొన్నారు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా శనివారం బి ఎర్రగుడి పంచాయతీలోని చెంచర్లపల్లి ఎర్రగుడి, మామిడిగారిపల్లి గ్రామాలలోని వేరుశనగ కంది ఆముద పంటలకు డిఏపి లిక్విడ్ స్ప్రే చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి ఏ పి బస్తాల ద్వారా కొనుగోలు చేసి పంటకు వేసేవారని అయితే విస్కో కంపెనీ వారు డిఏపిని స్ప్రే గా విక్రయిస్తున్నారని వీటిని ప్రతి రైతు ఉపయోగించుకోవచ్చు అన్నారు అలాగే వేరుశెనగ ఆముదము కంది వరి ఇతరేతర పంటలకు డిఏపి లిక్విడ్ స్ప్రే చేసుకోవచ్చన్నారు ఇది కేవలం లీటరు 500 రూపాయలని డీఏపీ బస్తా అయితే 17 అని లిక్విడ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు అలాగే రైతు పొలం గట్టున మొక్కలు నాటుకుంటే ఎంతో ఉపయోగకరమని 200 వేపమొక్కలను రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏడీఏ జయరానీ ,ఏవో రాజా కుమారి ఏఈఓ అనూష, ఆర్ఎస్ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు

## ఉచిత కుట్టు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

లక్కిరెడ్డిపల్లి; ఆగస్ట్ 23, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఉచిత కుట్టు (టైలరింగ్ )శిక్షణ కేంద్రాన్ని లక్కిరెడ్డిపల్లి మండల ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్కా చెల్లెమ్మ లు ఆర్థికంగా బలోపేతం ఆయెందుకు ఉచిత కుట్టు మిషన్ (టైలరింగ్ )శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ సహకారంతో చేపట్టిందన్నారు. శిక్షణ తీసుకున్నటువంటి మహిళలతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేటందుకు కృషి చేస్తుందని ప్రతి ఒక్కరూ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ కాలంలో 75 క్లాసులకు హాజరు అవ్వాలని శిక్షణనతారం ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున కుట్టు మిషన్లు అందేలా చర్యలు తీసుకుంటామని వాళ్లకి ఎలాంటి సమస్యలు ఉన్నా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రయినర్ కాంతమ్మ తో పాటు సర్పంచు లక్ష్మీనారాయణ, కావలి ఆంజనేయులు, తెలుగు యువత మండల అధ్యక్షుడు కొలిమి పకీరయ్య, ఏటు జెడ్ విశ్వం, ఓబులేసు, బోనాల దన, రవిశంకర్ రాయల్, ప్లై హేమంత్, వెంకటరమణ మొదలైనవారు పాల్గొన్నారు .

## మహిళా సంఘాలు వ్యాపార రంగాల్లో రాణించాలి

తంబళ్లపల్లె ఆగస్టు 23 ప్రభాతవార్త ః



మండలంలోని ఐకెపి మహిళా సంఘ సభ్యులు వ్యాపార రంగాలపై దృష్టి సారించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఇండియన్ బ్యాంక్ అగ్రి బిజినెస్ హెడ్ రఘునాథ సూచించారు. శనివారం ఆయన తంబళ్లపల్లె ఐకెపి కార్యాలయంలో జరిగిన అధికారుల సమావేశంలో మాట్లాడుతూ మహిళా సంఘాలకు రుణ పంపిణీలో ఇండియన్ బ్యాంక్ అగ్రగామిగా నిలిచినట్లు చెప్పారు. మహిళలు భవిష్యత్తులో మరింత వృద్ధి సాధించడానికి చిన్న చిన్న వ్యాపారాలు, పరిశ్రమలతో పాటు పాడి ఆవులు,గొర్రెల పెంపకం ఇంకా పలు రకాల వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం పీఎం జీఎస్ వై రుణాలు పొంది తద్వారా సబ్సిడీ తో తమ అభిరుచులకు అనుగుణంగా వ్యాపారాలు చేసుకోవాలన్నారు. మహిళలు చేసే వ్యాపారాలకు మార్కెటింగ్ సౌకర్యానికి ఐకెపి అధికారులు సహకరించాలని సూచించారు. ఈ సమీక్షలో ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఏపీఎం గంగాధర్, ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్ కుమార్, సీసీలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, భాష తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి ఆటో బోల్తా

గాలివీడు, ఆగస్టు 23(ప్రభాతవార్త):

బలిజపల్లి వద్ద ఆటో అదుపు తప్పి బోల్తాపడింది. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. స్థానికుల కథనం మేరకు శనివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో గాలివీడు నుండి నడింపల్లి వైపు వెళ్తున్న ఆటో జగనన్న కాలనీ వద్దకు రాగానే అదుపు తప్పి బ్రిడ్జి మీద నుండి కిందకు పడిపోయింది. అయితే అప్రమత్తమైన డ్రైవర్ చాకచక్యంగా దూకేయడంతో ప్రాణాపాయం తప్పింది. ఆటోలో ఉన్న పాల క్యాన్లు, ఎరువు బ్యాగులు కాలువలో పడ్డాయి. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టండి

ప్రొద్దుటూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణ ప్రాప్తం కూరగాయల మార్కెట్ లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక వైఎంఆర్ కాలనీ నందు ఉన్న కూరగాయల మార్కెట్ ను సందర్శించి వర్షం వచ్చినపుడు ప్రజలకు, వ్యాపారస్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని మున్సిపల్ కమీషనర్ కు తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రవిచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య, 5 వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి, నాయకులు షబ్బీర్, నంద్యాల హరినాథ్ రెడ్డి, జయలింగారెడ్డి, రామాంజనేయులు రెడ్డి, బూతురు వెంకట్రామి రెడ్డి, వ్యాపారస్తులు, అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ శక్తి పథకం పై భారీ బహిరంగ సభ.

తంబళ్లపల్లె ఆగస్టు 23 ప్రభాతవార్త ః



కూటమి పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ సక్సెస్ కావడంలో కీలక పథకమైన శ్రీ శక్తి ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన సీఎంకు కృతజ్ఞతలు తెలపడానికి నియోజకవర్గస్థాయి భారీ ఎత్తున మహిళల బహిరంగ సభకు ఏర్పాటు కు శ్రీకారం చుడుతున్నట్లు తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి దాసరిపల్లి కల్పనా రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆరు మండలాల మహిళ నాయకురాళ్లతో సమావేశంలో చర్చించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ భారీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి శ్రీకారం చుట్టామని నియోజకవర్గంలోని ప్రతి మహిళ ప్రభుత్వానికి అండగా నిలబడి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కు చెందిన టిడిపి మహిళా నాయకురాలు సిద్ధమ్మ, ఎ సుజాత, వనజమ్మ, మల్లికా బేగం, నగీన బేగం, అనిత పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం

బ్రహ్మం గారి మఠం ఆగస్టు 23 ప్రభాతవార్త



మండల కేంద్రము లోని వరుణ్ హైస్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ ఇ వి రమణారెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు .ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా ఆయుర్వేద డాక్టర్ పీ వీ మహేష్ బాబు (మెడికల్ ఆఫీసర్) పాల్గొని స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో పరిశుభ్రత గురించి అపరిశుభ్రత వలన వచ్చే జబ్బుల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు తదనంతరం, విద్యార్థుల చేత స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర యొక్క ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రామయ్య, ఓబులపతి, నాగార్జున, బాలసుబ్బయ్య, సందీప్ కుమార్, రవి కాంత్ రెడ్డి, పీవీ కళ్యాణి, సుభాషిని, సౌజన్య, సునీత, భారతి పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం, కాపర్ వైర్ చోరీ

ముద్దనూరు.ఆగస్టు23. ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని కడప తాడిపత్రి ప్రధాన రహదారి సమీపంలో ఉన్న విద్యుత్ ఉపకేంద్రం నికి అతి దగ్గరలో ఉన్న ముని రాజారెడ్డి క్రషర్ ఆవరణలోని 250 కె.వి విద్యుత్ నియంత్రికను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని విలువైన కాపర్ వైర్ ని దొంగలించినట్లు స్థానికులు తెలిపారు. దీని విలువ సుమారు పది లక్షలు ఉంటుందని అన్నారు మండల పరిధిలోని రైతు పొలాలలో విద్యుత్ నియంత్రణకులను వరుసగా రాత్రి సమయాలలో పగలగొట్టి అందులోని విలువైన కాఫర్ వైరుని చోరీలకు పాల్పడుతుండంతో మండల ప్రజలు రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ నియంత్రికలను పగలగొట్టి కాపర్ వైర్ చోరీలకు పాల్పడుతున్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పరిచి పునరావృతం కాకుండా చూడాలని మండల ప్రజలు రైతులు కోరారు.

## మానవత్వంతో కూడిన వీడ్కోలు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త:



స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు గుర్తుతెలియని వ్యక్తి మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి నాలుగు రోజులు బంధువులు ఎవరు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మేవాహెల్యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుభహాన్ ను సంప్రదించగా వారు స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుభహాన్, ట్రెజరర్ భార్గవ్ సాయి,ఈశ్వర్, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు మైకేల్ బాబు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరువుల షాపులను తనిఖీ

మైదుకూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:



కడప జిల్లా కలెక్టర్ మరియు కడప రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు అడిషనల్ యస్.పి.,మరియు కడప జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు ఎం. చంద్ర నాయక్ ఆదేశాల మేరకు శనివారం కడప విజిలెన్స్ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు, స్థానిక సి.ఐ రమణారెడ్డి వారితో కలిసి కడప జిల్లా, మైదుకూరు మండల కేంద్రము నందు గల ఎరువుల దుకాణములను అకస్మికంగా తనిఖీ చేయడము జరిగినది.ఈ తనిఖీలలో భాగంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ మరియు శ్రీ సాయి లక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపుల నందు గల ఎరువులకి సంబంధించిన రికార్డులను పరిశీలించడమైనది. అదే విధంగా ఎరువుల ధరలు ఎమ్మార్పీ ముద్రణ విషయాలను కూడా తనిఖీలు చేసారు. ఈ తనిఖీలలో మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం కృష్ణమూర్తి,విజిలెన్స్ సిఐ ఎం.శివన్న, స్థానిక సీఐ రమణారెడ్డి,మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రాజును కలిసిన తాసిల్దార్ పీర్ మున్నీ

రాజంపేట, ఆగస్టు23 ప్రభాతవార్త



నియోజవర్గ అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమని అందరూ కలసి అభివృద్ధికి పాటుపడతామని టీడీపీ అసెంబ్లి ఇంచార్జ్ జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం వివిధ శాఖల మండల అధికారులు జగన్మోహన్ రాజును కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జగన్మోహన్ రాజును కలిసిన వారిలో తాసిల్దార్ పీర్ మున్నీ, మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాసులు, ఎంపీడీవో వరప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో బాల మునిస్వామి, విద్యుత్ శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు కలిశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అంకితభావంతో పని చేయాలని సూచించారు.

## ధీరోదాత్తుడు టంగుటూరి ప్రకాశంపంతులు

కడప క్రైం ఆగస్టు 23, ప్రభాతవార్త :



ధీరోదాత్తుడు టంగుటూరి ప్రకాశంపంతులు అని ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి. రమణయ్య అని ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, ఆంధ్ర కేసర్తి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా యస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాలమేరకు నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. టంగుటూరి ప్రకాశంపంతులు 1872 ఆగష్టు 23 న ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారు. టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకుని, ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాస రావు, డి.పి.ఓ ఏ.ఓ కె.వెంకటరమణ, ఆర్.ఐ లు వీరేష్, 2టెటస్, శివరాముడు, శ్రీశైల రెడ్డి, ఆర్.యస్.ఐ లు, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి



కడప, ఆగస్టు 23, ప్రభాతవార్త :

వార్డ్ మహిళా సంరక్షణ కార్యదర్శులు వారి పరిధిలో జరిగే వినాయక చవితి వేడుకల వద్ద మండప నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని టూ టౌన్ సి.ఐ సుబ్బారావు తెలిపారు. ప్రతి మండపం దగ్గర ఆ మండపం కమిటీ వాళ్ళు పాటించవలసిన నియమ నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అలాగే వారి పరిధిలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా నిఘా ఉంచుతూ సమాచారాన్ని పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వెలకట్టలేనివి

వేంపల్లి:ఆగస్టు 23:(ప్రభాత వార్త)



దేశ స్వాతంత్రం కోసం తమ సరస్వాన్ని త్యాగం చేసిన సమరయోధుల త్యాగాలు వెలకట్టలేనివని ఉషా కిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీఎస్ రమణారెడ్డి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరు ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రకాశం పంతులు ప్రముఖ పాత్ర వహించారని ఆయన అన్నారు. ఆయన పోరాట పటిమకు నిదర్శనంగా ఆంధ్ర కేసరి బిరుదు లభించిందని అన్నారు.నిజాయితీ, ధైర్యం, త్యాగం, పట్టుదలకు ఆయన మారుపేరని, పిల్లలు ఆయన జీవితాన్ని ఆదర్శవంతంగా తీసుకొని దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

దువ్వూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:



ఈనెల 27వ తేదీన జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లోను, దువ్వూరు లోను విగ్రహాలను నెలకొల్పే వారు పోలీస్ శాఖ నుండి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ వినోద్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో విగ్రహాలను నెల కొల్పే వారితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే సమయంలో నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. విగ్రహాల వద్ద అన్ని ఏర్పాట్లకు నిర్వాహకులదే బాధ్యత అని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ భూషణం, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

కలికిరి, ఆగస్టు 23, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను శనివారం విజిలెన్స్ వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో ఉన్న ఎరువుల ఇల్వలు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. దుకాణం ముందు ఎరువుల ధరలకు సంబంధించి బోర్డును ఏర్పాటు చేయకపోవడంతో అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సీఐ నారాయణ మాట్లాడుతూ ఎరువుల దుకాణాల ముందు ఎరువులకు సంబంధించి ధరలను రైతులకు కనబడేలా బోర్డులు ఏర్పాటు చేయాలని దుకాణాల యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ హరికుమార్, వ్యవసాయాధికారిణి హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన అధికారులు

పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 23 ప్రభాత వార్త:



పోరుమామిళ్ళ ఎరువుల దుకాణాలను శనివారం విజిలెన్స్ , వ్యవసాయ అధికారులు, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్, డి.శ్రీనివాసులు, సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి చంద్ర మోహనరెడ్డి పోరుమామిళ్ళ మండలం లోని ఎరువుల దుకాణాలు అయిన పవన్ ఆగ్రో ఏజెన్సీస్, ఫెర్టిలైజర్స్ అను దుకాణాలు తనిఖీ చేసి, సరిఐన పత్రాలు లేనటువంటి ఎరువులు 6,33,350 రూపాయలు విలువ గల ఎరువులను సీజ్ చేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి రైతు తప్పనిసరిగా ఎరువులు కొన్న తరువాత రసీదు తీసుకోవాలని తెలియజేశారు. తనిఖీలో భాగంగా విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ రఫీ, మరియు సాంకేతిక వ్యవసాయ అధికారి బి.చంద్ర మోహన్, వ్యవసాయ విస్తరణ అధికారి రవి, వ్యవసాయ సహాయకుడు యం. రామ మోహన్ లు పాల్గొన్నారు.

## రక్తదానానికి సాటి మరొకటి లేదు..

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :



స్థానిక విజయనగరం వీధిలోని ఓంశాంతి భవనంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, టీడీపీ నాయకులు గుర్విరెడ్డి, జీవన్ జ్యోతి విద్యాసంస్థల అధినేత ఎత్తపు రామిరెడ్డి, బీకే శాంతలు జ్యోతినీ వెలిగించే ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు బీకే శాంత మాట్లాడుతూ భారత ప్రభుత్వంతో, ఐఆర్సిఎస్ తో సంయుక్తంగా శనివారం దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాలలో అతిపెద్ద రక్తదాన శిబిర కార్యక్రమాలు జరుపుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా గురువిరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో ఏకకాలంలో ఇటువంటి సామాజిక సేవలను చేస్తున్న బ్రహ్మకుమారిస్ వారిని అభినందించారు. రక్తదాతలకు హృదయాభి వందనలు తెలుపుతూ ప్రశంశా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ సీనియర్ ఆడిటర్ మల్లికార్జున రెడ్డి ,చార్టెడ్ అకౌంటెంట్ కిరణ్, జగదీష్, ఇరిగేషన్ అధికారులు,శివకుమార్, సుబ్బారావు, న్యాయవా దులు, వైద్యవిద్యార్థినిలు, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ అధికారులు, వేద వ్యాస,వెంకటేశ్వర,రాణి తిరుమల దేవి కళాశాలల విద్యార్థులు రక్తాన్ని ఇచ్చారు.

## కొత్త బార్ల పాలసీకి దరఖాస్తుల ఆహ్వానం

పీలేరు, ఆగస్టు 23 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-28 సంవత్సరానికి కొత్త బార్ పాలసీని ప్రకటించింది. ఈ పాలసీ ప్రకారం మొత్తం అన్నమయ్య జిల్లా లో 11 బార్లు (ఓపెన్ కేటగిరీ) మరియు 01 బార్ (రిజర్వ్ కేటగిరీ - గీతకులాల కోసం) లాటరీ విధానం ద్వారా కేటాయించ బడినవి. ప్రతి దరఖాస్తుకు రూ.5,00,000/ (వాపసు ఇవ్వని దరఖాస్తు రుసుము) సమర్పించాలి. ఈ సందర్భంగా కొన్ని అపోహలు వచ్చినందున, ఎక్సైజ్ కమిషనర్ శ్రీ నిశాంత్ కుమార్, ।తిలీ గారు స్పష్టతనిచ్చారు: నియమం 13(8)() ప్రకారం, కనీసం నాలుగు (4) దరఖాస్తులు అందినప్పుడు మాత్రమే లాటరీ విధానం ద్వారా బార్ లైసెన్స్ మంజూరు చేయబడుతుంది. నాలుగు కన్నా తక్కువ దరఖాస్తులు వచ్చినట్లయితే, ఆ బార్ లైసెన్స్కు లాటరీ జరగదు. లాటరీ నిర్వహించబడని సందర్భంలో, అభ్యర్థులు చెల్లించిన దరఖాస్తు రుసుమువారికి తిరిగి చెల్లించబడుతుంది. దరఖాస్తుదారులు ఎటువంటి అనుమానాలు లేకుండా విశ్వాసంతో పాల్గొనవచ్చును.

## వెల్లాల ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు మంజూరు

రాజుపాలెం, ఆగస్టు 23, ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెల్లాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో 3.5 లక్షలతో సిసి రోడ్డు మంజూరైనట్లు శనివారం పగిడాల ఎంపిటిసి సభ్యురాలు ప్రభావతి, మాజీ జెడ్పిటిసి సభ్యులు భాస్కర్ తెలుపుతూ ఈ రోడ్డు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే వరదరాజు రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ వాసుల సమస్య సిసి రోడ్డు ఆవశ్యకతను యువ నాయకులు కొండారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేశ్వర్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లగా వారు కాలనీవాసుల సమస్య పరిష్కారమునకు కృషి చేశారని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే మురుగునీటి సమస్య తీరుతుందని కాలనీ వాసులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

## నిర్ణీత ధరలకే ఎరువులు విక్రయించాలి

దువ్వూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:

మండలంలోని రసాయనిక ఎరువుల దుకాణా యజమానులు తమకు వచ్చిన రసాయనిక ఎరువులను ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే విక్రయించాలని మండల తహసిల్దార్ సంజీవరెడ్డి అన్నారు. శనివారం దువ్వూరులోని రసానికి ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ముఖ్యంగా డిఏపీ, యూరియా రసాయనిక ఎరువుల విక్రయం ఎలా ఉంది, అధిక ధరలకు విక్రయిస్తున్నారా లేదా, రికార్డులు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించారు. యూరియా, డిఏపీ ని ప్రభుత్వం నిర్ణయించిన ధరను కంటే ఎక్కువకు అమ్మితే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జాన్సన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు అనుమతి తప్పనిసరి

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 23, ప్రభాతవార్త:

వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించదలచిన వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకొని నియమ నిబంధనలు పాటించాలని డీఎస్పీ భావన తెలిపారు. వినాయక చవితి పురస్కరించుకొని జిల్లాలో పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించదలచిన వారు ముందస్తు పోలీసు అనుమతి పొంది ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలన్నారు జిల్లా ఎస్పీ సూచించారని డీఎస్పీ పేర్కొన్నారు. కనీసం 5 మంది సభ్యులతో కమిటీ ఏర్పడి గుర్తింపు కార్డుల నకలు పోలీసు వారికి చూపించి అనుమతి పొందాలన్నారు. ఫైర్ మరియు విద్యుత్తు శాఖల అనుమతులు తీసుకోవాలని మండపాలలో ఇసుక, నీటి బిందెలు సిద్ధంగా ఉంచుకోవాలి. లౌడ్ స్పీకర్లు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నామమాత్రపు సౌండ్తో వాడాలన్నారు. అసభ్య ప్రదర్శనలు, మద్యం లేదా మత్తు పదార్థాలు వాడరాదన్నారు. డీజే సిస్టం, పేలుడు పదార్థాలు పోలీసు అనుమతి లేకుండా వాడరాదన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘనలు జరిగినా పూర్తి బాధ్యత నిర్వాహకులదే అని సూచించారు. ఏవైనా అనుమానాస్పద లేదా అవాంఛనీయ సంఘటనలు గమనించిన పక్షంలో వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.

## ఉల్లి పంటను పరిశీలించిన ఉద్యానవన అధికారి

దువ్వూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:



మండలంలోని మీర్జా ఖాన్ పల్లె గ్రామంలో రైతులు సాగు చేసిన ఉల్లి పంటను ఉద్యానవన శాఖ అధికారి రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వర్షాలు రావడంతో ఉల్లి పంట అక్కడక్కడ దెబ్బతిన్నదని వర్షాలు ఆగిన వెంటనే 19:19:19, పొటాషియం నైట్రేట్ వంటి వాటిని పిచికారి చేయాలన్నారు. సూక్ష్మ పోషకాలు గల ఎరువులు వినియోగించుకోవాలని తెలిపారు. నత్ర జనిని ఎక్కువగా వాడరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకురాలు మరియమ్మ, రైతులు పాల్గొన్నారు.

## కాకాణిని పరామర్శించిన ఎమ్మెల్సీ , ఎమ్మెల్యే



బద్వేలు అర్బన్ ,ఆగస్టు 23, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం మోపిన అక్రమ కేసుల కారణంగా నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారంలో గత కొన్ని రోజులుగా రిమాండ్లో ఉన్న మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి బుధవారం విడుదలయ్యారు.ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ లతో పాటు నియోజకవర్గ పలువురు నాయకులు ఆయనను కలిసి పరామర్శించారు. ఇద్దరూ పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. అక్రమ కేసుల ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ నేతలను లక్ష్యంగా చేసుకోవడం దురదృష్టకరమని, పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

సంబేపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రతి ఒక్కరూ సంపూర్ణమైన ఆరోగ్యంగా జీవించగలరని రాష్ట్ర పాలయేకిరీ చైర్మన్ నాగేశ్వర్ నాయుడు, మండల స్పెషల్ ఆఫీసర్ డిపిఓ రాధమ్మ లు, ఎంపీడీవో రామచంద్ర అన్నారు శనివారం ఎంపీడీవో కార్యాలయం నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు స్వచ్చంద స్వర్ణాంధ్ర అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు ఈ ర్యాలీని రాష్ట్ర పాలయకరీ చైర్మన్ నాగేశ్వర్ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్కూల్ విద్యార్థులు అన్ని శాఖల అధికారులు సచివాలయ సిబ్బందితో కలిసి మానవహారం ్వనిర్వహించి స్వచ్చందర స్వర్ణాంధ్ర యొక్క ఉద్దేశాన్ని ప్రతిజ్ఞ కావించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలలో మూడవ శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రజలకు పరిసరాల పర్యావరణం పరిరక్షణ మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం తదితర అంశాలపై వివరించడం జరుగుతుందన్నారు అంతేకాకుండా వినాయక చవితి సందర్భంగా వివిధ రసాయనల ద్వారా ఏర్పాటు చేసిన విగ్రహాలు కాకుండా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పర్యావరణ కలుషితం కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సచివాలయసిబ్బంది స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీవారికి ప్రత్యేక పూజలు

బద్వేలు అర్బన్ , ఆగస్టు 23, ప్రభాతవార్త :



సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం వేంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనలతో విశేష పూజలు నిర్వహించారు. శనివారం నాటి పూజలలో ప్రత్యేక అభిషేక దాతలుగా చెవుల వెంకటేశ్వర్లు, సతీమణి, నాగమణి, పొదిలి శ్రీనివాసులు సతీమణి రాజేశ్వరి,పెద్ది వెంకట సుధాకర్ సతీమణి వసంత, ముదునోళ్ల సుధాకర్రెడ్డి సతీమణి శర్వాణి రెడ్డిలతో పాటు ప్రత్యేకఉభయదాతలుగా కుప్పం సుధాకర్ సతీమణి దాక్షాయణి, ఆదినారాయణ సతీమణి సౌజన్య కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించారు .అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ ,కమిటి సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందించారు.

## ఆదిత్య కళాశాలలో ఏడబ్ల్యుఎస్‌పై అవగాహన



మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, ఆగస్టు 23 ప్రభాతవార్త :
పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఏడబ్ల్యుఎస్ క్లౌడ్ కంప్యూటింగ్‌పై ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. బెంగుళూరులోని ట్రయాంజ్ డిజిటల్ సర్వీసెస్ టెక్నికల్ లీడ్ డాక్టర్ వి.రహంతుల్లా ఈ అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలోని ఆర్థిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ డేటాసైన్స్ ఏవన్ అండ్ డిఎస్ విభాగం ఏడ్ల్యుఎస్ క్లౌడ్ కంప్యూటింగ్, పండమెంటల్స్ నుండి హ్యాండ్స్-ఆన్ ప్రాక్టీసెస్ అంశంపై మాట్లాడారు. అమేజాన్ వెబ్ సర్వీసెస్ యొక్క ప్రధాన భావాలను విషదీకరించారు. హెల్త్‌కేర్, బ్యాంకింగ్, ఈకామర్స్, విద్యతో సహా వివిధ రంగాల్లో క్లౌడ్ స్వీకరణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు ఎం.నాగమల్లారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాముడులు పాల్గొని విద్యావేత్తలు, పరిశ్రమ పద్దతుల మద్య అంతరంగాన్ని తగ్గించడంలో విభాగం చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు.

## కళాశాల నిర్మాణాలను పట్టించుకోని ప్రభుత్వం

### సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు



మెడికల్ కళాశాల వద్ద సిపిఎం నాయకులు

మదనపల్లె, ఆగస్టు 23 ప్రభాతవార్త :
మెడికల్ కళాశాల నిర్మాణ పనులను కూటమి ప్రభుత్వం గాలికి వదిలివేసిందని సిపిఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఎం నాయకులతో కలసి ఆయన ఆగిన మెడికల్ కళాశాల నిర్మాణ భవనపు పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022లో వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త మెడికల్ కళాశాలను మంజూరు చేసిందన్నారు. 2023కల్లా భవనాలు పూర్తి చేసి 2024కు కళాశాలను ప్రారంభించాలను కొన్నారన్నారు. బిల్డింగులు ప్రారంభం కాకమునుపే భవనాలు మరమ్మత్తులకు గురై వర్షానికి ఉరుస్తూ కూలిపోయే స్థితికి చేరాయన్నారు. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే పూర్తిగా నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. నిర్మాణదశలో ఉన్న భవనాలు శిధిలావస్థకు చేరాయన్నారు. విలువైన వస్తుసామాగ్రి శిధిలావస్తుకు చేరుతోందన్నారు. ఆగిన మెడికల్ కళాశాల పనులను పూర్తిచేసి 2026లో కళాశాలను ప్రారంభించాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిశర్మ, రామక్రిష్ణ, రామ్మూర్తి, శ్రీరాములు, రాజు, క్రిష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

## చివరి శ్రావణ మాసం పూజలు

రామసముద్రం ఆగస్టు 23ప్రభాతవార్త
మండలంలోని దిన్నిపల్లె సమీపంలో వెలసిన గెవితిమ్మరాయ స్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం పూజలు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఐదవ శనివారం ఆలయం భక్తులతో కిక్కిరిసిపో పోయింది. స్వామి దర్శనానికి ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్, అనిల్ స్వామి, శ్రీనివాస్ ఆచార్ ఆర్చక బృందం ఉదయం ఆలయ శుద్ధి చేసి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి స్వామివారిని పలురకాల పుష్పాలతో అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఘనంగా ఆంధ్ర కేసరి జయంతి వేడుకలు

సిద్ధవటం ఆగస్టు 23 ప్రభాతవార్త
ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా 11బెటాలియన్లో శనివారం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 11 వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ కె ఆనంద రెడ్డి హాజరయినారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర మొట్ట మొదటి ముఖ్యమంత్రి గా పని చేయడమైనది తరువాత ఆయన దేశానికి చేసినటువంటి సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యాక్రమంలో కమాండెంట్ కె ఆనంద రెడ్డి , అసిస్టెంట్ కమాండెంట్ డి.ఎస్.పి శ్రీ కె వెంకటరెడ్డి , అసిస్టెంట్ కమాండెంట్ పి రాజశేఖర్ బెటాలియన్ అధికారులు పోలీసులు పాల్గొన్నారు.



## శాఖా పరమైన చర్యలు తీసుకోవాలి



రామాపురం ఆగస్టు 23 ప్రభాతవార్త
శ్రీశైలం రేంజ్ పరిధిలోనీ అటవీ శాఖ సిబ్బందిపై జరిగిన భౌతిక దాడులకు నిరసనగా అన్నమయ్య డివిజన్ రాయచోటి రేంజ్ అటవీ శాఖ సిబ్బంది శనివారం సామూహిక నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం రేంజ్ పరిధిలో అటవీ శాఖ సిబ్బందిపై జరిగిన దాడిలో శ్రీశైలం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అతని అనుచరులపై శాఖా పరమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్"

లక్కిరెడ్డిపల్లి; ఆగస్టు 23, ప్రభాతవార్త
పోలీస్ స్టేషన్ కార్యాలయంలో "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించారు. స్టేషన్లు/కార్యాలయాలను శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను, పచ్చికను తొలగించేశారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్" కార్యక్రమం నిర్వహించాలని ఇచ్చిన సూచనలతో పరిసరాలను శుభ్రం చేశారు. భావితరాలకు మెరుగైన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవీంద్రబాబు, ఏఎస్ఐ మస్తానయ్య, హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం, సుబ్బారెడ్డి రామంజుల రెడ్డి , రవి ఫైరోజ్ ఖాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఐవిపై అవగాహన కలిగి ఉండాలి

లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త
పిసిఎస్ఎస్ ప్రాజెక్టు మేనేజర్ స్వాతి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి ఆదేశాల మేరకు శనివారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఎన్ఏసివో నేతృతంలో 8 వారాలపాటు మీకు తెలుసా రాష్ట్రస్థాయి ఛాంపియన్ అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కాలేజీలు పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎయిడ్స్ క్షయ వ్యాధి ఉన్నవారు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయించుకొని మందులు వాడాలన్నారు. హెచ్ఐవి రక్త పరీక్షలు చేసుకొనేలా బాధితులు ముందుకు రావాలని వారిని సమాజం చిన్నచూపు చూడకుండా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం హెచ్ఐవి పోస్టల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంల్లో ప్రిన్సిపల్ ప్రవీణ ఉపాధ్యాయులు ఉషారాణి జయసుధ చంద్రమ్మ మహిళ పి ఈ టి అంజలి పిసిఎస్ ప్రవీణ ఓఆర్డబ్ల్యూ విజయలక్ష్మి పిఇ సంపూర్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవ కమిటీలకు పలు సూచనలు

### మైదుకూరు డివిజన్ డిఎస్పి రాజేంద్రప్రసాద్,

మైదుకూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:
శాంతిభద్రతలకు భంగం కలిగించ కుండా వినాయక పండుగను, నిమర్జనాన్ని జరుపుకోవాలని వినాయక ఉత్సవ కమిటీలకు పోలీసు వారు తెలియజేశారు. మైదుకూరు మండలం మరియు మున్సిపాలిటీ లోని గణేష్ ఉత్సవ కమిటీలకు మైదుకూరు డిఎస్పీ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిఎస్పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పండుగను కుల మతాలకతీతంగా శాంతిభద్రతల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. విగ్రహాల శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదన్నారు. విగ్రహాల వద్ద నిమజ్జనం సమయంలో ఆకతాయిలు అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పండగ మొదలుకొని నిమజ్జనం పూర్తి అయ్యేవరకు కమిటీ వారిదే పూర్తి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రమణారెడ్డి,ఎస్.ఐ చిరంజీవి, శ్రీ గణపతి మహోత్సవ సమితి అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## 1098 - పిల్లల కోసం భద్రతా ఫోన్



తొండూరు ఆగస్టు 23 ప్రభాతవార్త :
తొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల నందు 1098 అంటే ఏమిటి?ఇది పిల్లల కోసం ప్రత్యేకంగా ఉచిత అత్యవసర సేవా ఫోన్ నెంబర్.24 గంటలూ, 365 రోజులు అందుబాటులో ఉంటుంది.ఎక్కడ ఉన్నా, ఎలాంటి ఫోన్ నుండైనా ఉచితంగా కాల్ చేయవచ్చు.ఎప్పుడు 1098 కి ఫోన్ చేయాలి?పిల్లల హక్కులు ఉల్లంఘించబడినప్పుడు లేదా ప్రమాదం ఎదురైనప్పుడు ఈ నెంబర్‌కి కాల్ చేయాలి. ఎవరైనా చిన్నారి ఇబ్బందిలో ఉన్నప్పుడు తక్షణమే 1098 కి కాల్ చేయాలి. మనకోసం మాత్రమే కాకుండా, మరొక పిల్లాడిని కాపాడడానికి కూడా ఉపయోగించాలి. ఇది పోలీసు నెంబర్ కాదు, భయపడాల్సిన అవసరం లేదు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా అంజన్నకు శ్రావణ మాస పూజ.

తొండూరు ఆగస్టు 23 ప్రభాతవార్త :
తొండూరు గ్రామంలో శ్రావణ మాస అయిదవ వారం చివరి రోజు అయిన శనివారం నాడు తొండూరు గ్రామంలోని పాటిమీద వెలసిన ఆంజనేయ స్వామి కి భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. దేవాలయంలో విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీర్వాదాలు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయగా, భక్తులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం



బద్వేలు, ఆగస్టు 23, ప్రభాతవార్త
పరిసరాల పరిశుభ్రత తో కంటి వ్యాధుల భారీ నుండి భద్రత పొందవచ్చని శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వెంకటసుబ్బారెడ్డి అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్చాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రుతుపవనాలు వచ్చాయి కనుక వాతావరణంలో మార్పులు వస్తాయనీ,.ఈ కాలంలో నీటి నిల్వ ఎక్కువగా ఉంటుంది కావున మురికి నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్యాక్టీరియా,క్రిములు మరియు కీటకాలు తో పాటు దోమలు చేరి వివిధ రకాల వ్యాధులు రావడానికి కారణమవుతాయి.కావున మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలని చెప్పారు.ఈకార్యక్రమంలో ఎస్ ఎ ఎస్ ఏ నోడల్ ఆఫీసర్ సి. హెచ్. ఈశ్వరయ్య, సభ్యులు డా. ఎం. దొరస్వామి నాయక్, మేరీ స్వర్ణలత, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ

ముద్దనూరు.ఆగస్టు23. ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్చంద కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణ పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి పాత బస్టాండు కూడలి వరకు అవగాహన ర్యాలీ చేపట్టి మానవహారంగా నిలబడి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్చంద్ర కార్యక్రమం పై ఎంపీడీవో పరిపూర్ణ అరుంధతి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఒక్కరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, మేజర్ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహులు,ఏపీవో గంగయ్య వెలుగు సీసీలు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు..

సుండుపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఆరోగ్య పురంలో వెలిసిన శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాసచివరి శనివారం శుభ సందర్భంగా స్వామివారికి అభిషేకన పూల అలంకరణ అనంతరం నైవేద్యం సమర్పించడం జరిగినది వచ్చిన భక్తులు తల లీలలు సమర్పించుకున్నారు వారికి అర్చన చేసి తీర్థ ప్రసాదం ఇవ్వడం జరిగినది అర్చక స్వామి అమృనాయక్ తెలియజేశారు.



## విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలి

పీలేరు ఆగస్టు 23 ప్రభా వార్త:
పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలలపై పీలేరు పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ సందర్భంగా సిఐ యుగంధర్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల పాఠశాలలకు వెళ్ళే సమయంలో, పాఠశాల నుంచి బయటకు వచ్చే సమయంలో ఎవరైనా ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తించిన, అనవసరంగా రాద్ధాంతం సృష్టించిన ఎంతటి వారినైనా సరే కఠిన చర్యలు తప్పవని పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ హెచ్చరించారు. విద్యార్థినీ,విద్యార్థులు ధైర్యంగా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి పాఠశాలలో చదువుకొని తమలక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ఎవరిపైన, ఎలాంటి అనుమానాలు ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. శనివారం ప్రభుత్వ పాఠశాల దగ్గర అనుమానంగా ద్విచక్ర వాహనాలలో తిరుగుతున్న ఆకతాయిలను విచారించి వారికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.



## మామిడి కోత అనంతరం తీసుకోవలసిన జాగ్రత్తలు



సుండుపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ముదుంపాడు గ్రామం రైతు సేవ కేంద్రం లో మామిడి కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎరువులు వాడకము, దున్నక విధానము, కొమ్మల కత్తిరింపు దానిపై ఈరోజు మామిడి రైతులు కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఉత్తమ ఆదర్శ రైతు అమృనాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి వనిత బాయ్, శాస్త్రవేత్త రేణుక ప్రసాద్ రెడ్డి, ఉద్యాన సహాయకులు రెడ్డప్ప రెడ్డి పాల్గొని పై విషయాలన్నీ రైతులతో చర్చించడం జరిగిందని తెలియజేశారు. ఆదర్శ రైతు మాట్లాడుతు రైతులకు కావాల్సిన తారువాలు పట్ట, పట్టతోపాటు కత్తెర రంపాల గురించి కూడా అడగడంతో పాటు గత సంవత్సరం ఎకరాకి 2000 ఇన్సూరెన్స్ రావడానికి రైతులు ప్రీమియం కట్టడం జరిగిందని ఇన్సూరెన్స్ డబ్బులు ఇంకా రాలేదని ఉద్యానవనశాఖ అధికారిని అడగడం జరిగింది. ఆ ఇన్సూరెన్స్ మంజూరు అయిందని మేడం చెప్పడం జరిగిందని, తప్పకుండా ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయి ఎంత వచ్చేది మేము త్వరలో తెలియజేస్తామని చెప్పడం జరిగినది.

## మారుమూల ప్రాంతాలలో న్యాయ సేవలు అందించాలి

### 11 అదనపు జిల్లా జడ్జి ఏ. మహేష్

పీలేరు ఆగస్టు 23 ప్రభాతవార్త :
జాగృతి అనగా మారుమూల ప్రాంతాలలో ఉండే ప్రజలకి న్యాయ సేవలు అందించడమే వాటి యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ స్కీము 2025 ప్రారంభం చేశారు. ఈ స్కీం ద్వారా జడ్జిగారు ఛైర్పర్సన్ గా, మరియు ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ నుండి ఒక అధికారిని మెంబర్ గా ఆదేశాలు చేయడం జరిగింది. రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి తహసిల్దార్, పోలీస్ డిపార్ట్మెంట్ నుండి సీఐ, ఎంపీడీవో, ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్, పోస్టల్ డిపార్ట్మెంటు నుండి ఇన్స్పెక్టర్, బ్యాంక్ నుండి మేనేజర్ అధికారి, ఇద్దరు న్యాయవాదులు, నలుగురు పారా లీగల్ వాలంటీర్లు, పీలేరు రైల్వే స్టేషన్ అధికారి, ఇలా ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ నుంచి అధికారులు నియమించి, అందుతున్న స్కీములు, న్యాయ సేవ యొక్క టోల్ ఫ్రీలు, మీ ఆఫీసులో డిస్ప్లేలో చూపించాలని, మారుమూల ప్రాంతాలలో సమస్యలు ఉంటే వాటిని అధికారులు పరిష్కరించాలని, వాటిని వెంటనే నివృతి చేసే విధంగా పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాఖల అధికారులు ప్రతి ఒక అధికారి పాల్గొనడం జరిగినది.

## ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)
అన్నమాచార్య యూనివర్సిటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఎంట్రిక్స్ అసోసియేషన్ సమన్వయంతో "జాతీయ అంతరిక్ష దినోత్సవం"ను శుక్రవారం విశేషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ. సాయిబాబా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశం అంతరిక్ష రంగంలో సాధించిన విజయాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని సంపాదించాయని, విద్యార్థులు కూడా అంతరిక్ష పరిశోధనలో నూతన ఆవిష్కరణలతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ మాట్లాడుతూ అంతరిక్ష విజ్ఞానం అనేది యువతకు స్ఫూర్తిదాయకమైన రంగమని, శాస్త్రవేత్తల త్యాగం, కృషి వల్లే నేడు భారత్ అంతరిక్ష శక్తిగా ఎదిగిందని చెప్పారు. విభాగాధిపతి చిన్నబాబు విద్యార్థులకు ఉపగ్రహ సాంకేతికత, అంతరిక్ష పరిశోధనలో భవిష్యత్ అవకాశాలపై విలువైన సూచనలు అందించారు. కార్యక్రమంలో వక్తలు ఐఎస్ఆర్ఓ విజయవంతంగా నిర్వహించిన చంద్రయాన్, ఆదిత్య, గగనయాన్ వంటి మిషన్లను ప్రస్తావిస్తూ, విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో ముందుకు రావాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మోడల్స్, పోస్టర్ల ప్రదర్శన, క్విజ్, టెక్నికల్ సెమినార్లలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికేట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.హెచ్. నాగరాజు, డాక్టర్ సి. వెంకటేష్, డాక్టర్ ఎస్. కరీముల్ల తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే Antrix Association అధ్యక్షుడు పి. రమేష్ బాబు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

## టైరు పగిలి ఇన్నోవా బోల్తా, ఇద్దరు మృతి

మదనపల్లెక్రైమ్, ఆగస్టు 23 ప్రభాతవార్త.
టమోటా మండిలో పనిచేసే కూలీలు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు బోల్తా పడి ఇద్దరు మృతిచెందగా నలుగురు గాయపడిన సంఘటన శనివారం తెల్లవారుజామున బి కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లె పట్టణం బి కె పల్లికి చెందిన వెంకటరమణ కుమారుడు శ్రీనివాసులు (49), అమ్మ చెరువు మిట్టలో నివాసం ఉన్న శివకుమార్ కుమారుడు సాయి ప్రతాప్ (22), సిటిఎం రోడ్లో నివాసం ఉన్న రహంతుల్లా కుమారుడు సుహేల్ (23), ఇందిరా నగర్లో నివాసం ఉన్న మస్తాన్ వల్లి కుమారుడు అష్రఫ్ అలీ (22), దేవళం వీధికి లో నివాసం ఉన్న చాంద్బాషా కుమారుడు షేక్ నిజాముద్దీన్ (27), నీరు గట్టు వారి పల్లె లో నివాసమున్న ఇస్మాయిల్ కుమారుడు షేక్ మహబూబ్ బాషా (27), ఈశ్వరమ్మ కాలనీకి చెందిన లేట్ అల్లావుద్దీన్ ఖాన్ కుమారుడు పఠాన్ ఖాదర్ ఖాన్ (54) లు మదనపల్లె టమోటా మార్కెట్ యార్డులోని ఎస్వీఎస్ కమిషన్ మండిలో రైటర్లుగా పనిచేస్తున్నారు. వీరందరూ శుక్రవారం రాత్రి మొలకలచెరువు లోని కేజీఎన్ టమోట మండిలో టమోటాలు కొనుగోలు నిమిత్తం ఇన్నోవా కారులో వెళ్లారు. తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలోని గోళ్లపల్లి వద్ద ఇన్నోవా కారు టైరు పేలడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న శ్రీనివాసులు, సాయిప్రతాప్ లు అక్కడికక్కడే మృతి చెందగా, మరో నలుగురు గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సంఘటనను గమనించిన స్థానికులు పోలీసులకు, 108 వాహన సిబ్బందికి సమాచారం ఇచ్చారు. గాయపడిన వారిని 108 లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో నిజాముద్దీన్ , మహబూబ్ బాషా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. మిగిలిన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్సలు అందించారు. బి. కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన వారి మృతదేహాలకు మదనపల్లి ఆసుపత్రిలో శవ పరీక్షలు పూర్తి చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



## పారిశుద్ధంపై అవగాహన ర్యాలీ



తంబళ్లపల్లె ఆగస్టు 23 ప్రభాతవార్త ః
తంబళ్లపల్లె మండల కేంద్రంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రప్రదేశ్ లో భాగంగా స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో థామస్ రాజా ఆధ్వర్యంలో అధికారుల అవగాహన ర్యాలీ జరిగింది. సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పారిశుధ్యం తోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం పలుచోట్ల పారిశుద్ధ్య పనులు చేపట్టి మొక్కలు పెంపకం, సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగ సుబ్బరాయుడు,ఏఈలు వెంకటరమణ, సుజాత,కార్యదర్శి శ్రీనివాసరావు, విఆర్ఓ వెంకట రమణ, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్,ఫోర్డు నరసింహులు, టిడిపి నాయకులు నర్సింహులు, రామాంజులు, రషీద్ భాష, పద్మావతి, భాస్కర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా హాయాంలోనే హంద్రీ-నీవా జలాలు

### నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్అహ్మద్

మదనపల్లె, ఆగస్టు 23 ప్రభాతవార్త :
వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే హంద్రీ-నీవా కాలువ ద్వారా కుప్పంకు హంద్రీనీవా జలాలు రావడం జరిగిందని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్అహ్మద్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో హంద్రీనీవా కాలువ నిర్మాణ పనులు జరిగాయాన్నారు. మళ్లీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హంద్రీనీవా కాలువ ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు రావడం జరిగిందన్నారు. అయితే ఇటీవల కూటమి ప్రభుత్వం హంద్రీనీవా కాలువకు తూతూ మంత్రంగా లైనింగ్ పనులు చేసి నీరు తెచ్చి ప్రజలను మభ్యపెడుతోందన్నారు. వైకాపా హాయాంలోనే హంద్రీ-నీవా కాలువ పూర్తి చేయడం జరిగిందన్నారు. సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు పనులు కూడా వైకాపా హాయంలోనే జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు పనులు పూర్తి చేసి హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులతో పాటు సమ్మర్ స్టోరేజ్‌లకు నీరు మళ్ళించి పడమటి ప్రాంత ప్రజలకు తాగు,సాగునీరు అందించాలన్నారు.



## 25న సాధారణ సమావేశం

మదనపల్లె, ఆగస్టు 23 ప్రభాతవార్త :
మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 25న సోమవారం సాయంత్రం జరుగుతుందని ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పట్టణంలో నెలకొన్న ప్రజాసమస్యలపై చర్చించి పరిష్కారానికి కౌన్సిల్ ఆమోదం పొందడం జరుగుతుందన్నారు. అదే విధంగా కౌన్సిల్ అజెండాలో పేర్కొన్న అంశాలపై చర్చించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరుకు గానూ ఆజెండాను ఆమోదించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మున్సిపల్ ఉద్యోగులు, కౌన్సిలర్లు హాజరు కావాలని కోరారు.

## సైబర్ చట్టం పై అవగాహన ముఖ్యం

మదనపల్లెక్రైమ్, ఆగస్టు 23 ప్రభాతవార్త.
న్యాయవాదులు సైబర్ చట్టం, ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏపీ హైకోర్టు ఫార్మర్ జడ్జి జస్టిస్ డాక్టర్ వి.రాధాకృష్ణ కృపాసాగర్ తెలిపారు. శనివారం మదనపల్లె బార్ అసోసియేషన్ కార్యాలయంలో సైబర్ చట్టం, ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ పై వర్క్ షాప్ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ డాక్టర్ వి.రాధాకృష్ణ కృపాసాగర్ మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రస్తుతం పెచ్చుమీరిన సైబర్ నేరాలను నిరూపించే క్రమంలో సైబర్ చట్టం, ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అందుకు తగ్గ పలు సెక్షన్ల ను పూర్తి అవగతం చేసుకుని ముందు కెళ్లాలని సూచించారు. వాటి అవగాహన అవసరమైన కొన్ని ప్రాముఖ్యమైన అంశాలను వివరించారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు జస్టిస్ డాక్టర్ రాధాకృష్ణ కృపాసాగర్ ను పూలమాల, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమర్నాథ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మనోహర్, జాయింట్ సెక్రటరీ సోమశేఖర్, రెండవ అదనపు జిల్లా జడ్జి సూర్యనారాయణ మూర్తి, న్యాయమూర్తులు శ్రీలత, సుభాన్, శిరీష, కీర్తన, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## కాలువల పై మూతలు వెయ్యాలని మండిపాటు



తంబళ్లపల్లె ఆగస్టు 23 ప్రభాతవార్త ః
మండల కేంద్రంలో మురికినీటి కాలువను ఏర్పాటు చేసి పైన మూతలు వేయకపోవడంతో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానిక మహిళలు అధికారులను నిలదీశారు. శనివారం మసీదు వీధిలోని మహిళలు కాలువల నుండి దుర్వాసన తోపాటు దోమలు ప్రబలి వ్యాధుల బారిన పడుతున్నామని స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో థామస్ రాజా లకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా బస్టాండ్ కాలనీలో మురికి నీరు నడిరోడ్డుపై మారడంపై అధికారులు పరిశీలించి వెంటనే కాలవల నిర్మాణాలతో పాటు కాలువల పై మూతలు వేయడానికి సంబంధిత ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులను ఫోన్లో మాట్లాడి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఆయన వెంట కార్యదర్శి శ్రీనివాసరావు, వీఆర్వో వెంకటరమణ, ఏఈ రమణ పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాల అభివృద్దే ప్రసాదం స్కీం లక్ష్యం

బ్రహ్మంగారిమఠం, ఆగస్టు 23 ప్రభాతవార్త ః
ప్రసాదం పథకం ద్వారా రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాలకు మహర్దశ పట్టనుంది ప్రసాదం పథకం మనకు బ్రహ్మంగారి వరమని,ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం బ్రహ్మంగారి పుణ్యక్షేత్రానికి దేవాదాయ శాఖ కమిషనరుగా రామచంద్రమోహన్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌తో కలసి మఠం ప్రాంగణంలోని భక్తుల విశ్రాంతి భవనం, కల్యాణమండపం పార్కులోని మరుగుదొడ్లు, మాడ విధుల్లో తొలగించిన వ్యాపార సముదాయాలు, కక్కయ్య స్వామి మఠం, పోలేరమ్మ గుడి, బ్రహ్మంగారి నివాసం తదితరాలు పిట్ పర్సన్ శంకర్ బాలాజీ తో కలిసి పరిశీలించారు. ఈ పుణ్యక్షేత్రాన్ని భక్తులకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని తెలిపారు. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అనువైన ప్రాంతమని, బ్రహ్మసాగర్ ప్రాజెక్టు నందు బోటు షికారు ప్రారంభించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చొరవ చూపాలన్నారు. ప్రసాదం పథకం ద్వారా చేపట్టవలసిన పనుల నివేదికతో పాటు బ్లూ ప్రింట్ సిద్ధం చేయాలని సూచించారు.



## కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

**లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్..**



సమావేశంలో మాట్లాడుతున్న సివిల్ జడ్జి భరత్ కమల్

**లక్కిరెడ్డిపల్లి; ఆగస్టు 23 ప్రభాతవార్త**

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్ పేర్కొన్నారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ లో భాగంగా భాగంగా శనివారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో హాస్టల్ వసతిగృహాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. 10 తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మాధ్యమిక చదువులోనే ఉజ్వల భవిష్యత్తును పెంచుకోవచ్చని , బాగా చదివి ఐఏఎస్, ఐపీఎస్ , జడ్జి లాంటి ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన విద్యార్థులకు సూచించారు .ముందుగా మన చుట్టూ ఉన్న పరిసరాలను, మన సంస్కృతిని మార్చుకోవాలన్నారు. బాగా చదివితే అటు తల్లిదండ్రులకు,యిటు ఉపాధ్యాయులకు, పాఠశాలలకు, గ్రామానికి మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు పదవ తరగతి, ఇంటర్ ఇంటర్మీడియట్లో మంచి మార్కులు సాధిస్తే మంచి కాలేజీల్లో సీటు వస్తుందన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదని, పొరపాటున ప్రమాదం జరిగితే కేసులు నమోదయితాయని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, కోర్టు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంటరానితనంపై విద్యార్థుల పాత్ర కీలకం

**మూడవ అదనపు జిల్లా జడ్జి ఎస్. ప్రవీణ్ కుమార్**



మాట్లాడుతున్న మూడవ అదనపు జిల్లా జడ్జి ఎస్. ప్రవీణ్ కుమార్

**రాజంపేట, ఆగస్టు23 ప్రభాతవార్త**

సమాజంలో అంటరానితనం రూపుమాపేందుకు, అందరూ అందరూ సమానమేనని చాటేందుకు విద్యార్థులు పాత్ర ఎంతో కీలకమని రాజంపేట మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. పౌర హక్కులపై విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరం ఉన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టాలు, ఫోక్సో చట్టం, అంటరానితనం విద్యార్థులకు కనీస అవగాహన అవసరమన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడంలో విద్యార్థులు సామాజిక స్పృహతో వ్యవహరించాలన్నారు. సాటి మనిషిని గౌరవించడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. కులమతాలకు అతీతంగా, తరతమ భేదాలు లేకుండా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. రాజంపేట అడిషనల్ ఎస్పీ రామ్నాథ్ హెగ్డే మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం, సాంఘిక సంక్షేమ అధికారిని హైమావతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత నాయుడు, అర్బన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విరివిగా మొక్కలు నాటండి

**సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి**



మొక్కలు నాటుతున్న సబ్‌కలెక్టర్

**మదనపల్లె, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ విరవిగా మొక్కలునాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి తెలిపారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని సుభాష్‌రోడ్డులో ఉన్న రామారావు ప్రాథమికోన్నత పాఠశాల నందు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈకార్యక్రమం ద్వారా పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ భేషరతుగా ఉండాలన్నారు. ప్రతి వార్డుల్లో స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయడం వల్ల దోమలను పూర్తిగా నివారించవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్రలో భాగస్వామ్యులై పారిశుద్ధ్య నిర్వహణతో పాటు మొక్కలను నాటి కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా నిర్మించే భవనాల వద్ద మున్సిపల్ అనుమతులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో చేపట్టిన స్టాల్స్‌ను పరిశీలించి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, మెప్మా కోఆర్డినేటర్ మదుసూదన్‌రెడ్డి, మున్సిపల్, సచివాలయ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## బెంచీలను పగలగొట్టిన అల్లరి మూకలు

**యర్రగుంట్ల ఆగస్టు 23 ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పూర్వపు విద్యార్థులు, పెద్దలు పిల్లలు కూర్చోవడానికి వేసిన బెంచీలను, కొంత మంది అల్లరిముకలు, తాగుడుకు బానిసైన వ్యక్తులు వాటిలో ఉన్న ఇనుప రాడ్ల కొరకు పగలగొట్టి వాటిని తీసుకువెళ్లారని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రామాంజనేయరెడ్డి అన్నారు. అంతేకాకుండా ఒక మంచి సదుద్దేశంతో పూర్వపు విద్యార్థులు వేసినటువంటి వాటిని పగులగొట్టడం చాలా దారుణమన్నారు. ఉపాధ్యాయులు చంద్రబాబు రెడ్డి ,చాంద్ భాషా మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి పనికెమాలిన పనులు ఎవరూ కూడా చేయకూడదని వారు కోరారు. ప్రజలకు విద్యార్థులకు ఉపయోగకరమైన వాటిపై చేయడం సరికాదన్నారు. మైదానంలో ముసలివారు క్రీడాకారులు ఉదయం సాయంకాలము తర్ఫీదు కొరకు వస్తుంటారని ఇలాంటి పని చేయడం సరికాదన్నారు. వీలైతే పాఠశాల క్రీడా మైదానాన్ని పదిమందికి ఉపయోగపడే విధంగా తయారు చేసుకోవాలి ,కానీ ఈ విధంగా చేయడం సబబు కాదన్నారు. ఇలాంటి చర్యలు చేస్తున్నప్పుడు చూసిన వ్యక్తులను తమ దృష్టికి తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కోరారు.



# పరిశుభ్రత ప్రగతికి సోపానం

**ఒంటిమిట్ట ఆగస్టు 23( ప్రభాతవార్త)**

ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన ఒంటిమిట్ట రామాలయం వద్ద శనివారం ప్రభుత్వ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప ఆర్డీవో జాన్ ఎర్విన్, జడ్పీ సీఈఓ ఓబులమ్మ హాజరయ్యారు. ముందుగా వారు పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ఎప్పుడైతే గ్రామాలు పరిశుభ్రంగా పచ్చదనంతో కలకల లాడుతూ ఉంటాయో అప్పుడు మానవ జీవన విధానం సుఖవంతంగా సాగుతుందని ఆయురారోగ్యాలతో ఉంటారన్నారు. కనుక ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రత ప్రగతికి సోపానమని అన్నారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని క్రిమి కీటకాలు దోమలు ప్రబలం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయని వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆరుబయట మలమూత్ర విసర్జన పనికిరాదన్నారు. మురికి కాలువల వద్ద దోమలు ఉండే అవకాశం ఉందని కావున జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు మురికి కాలువల వద్ద క్రిమి సంహారక మందులను ఉపయోగించాలన్నారు. కాచి వడపోసిన నీళ్లు తాగాలని, దోమతెరలు వాడాలని, నిల్వ ఉన్న నీటిలో తరచుగా బ్లీచింగ్ పౌడర్ వాడాలన్నారు. అనారోగ్య పరిస్థితి ఏర్పడినట్లయితే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్యం అందించుకోవాలని నాణ్యమైన మందులను ప్రభుత్వము పంపిణీ చేస్తుందని ఒకసారి గుర్తు చేశారు. ఏదేమైనప్పటికీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఈ ర్యాలీ కార్యక్రమంలో అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రభుత్వ అధికారులు, మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## పేరు గొప్ప... ఊరు దిబ్బ...

**ఓబులవారిపల్లిలో పడకేసిన పారిశుద్ధ్యం....**



**ఓబులవారిపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త**

ఓబులవారిపల్లి మండలం అంటే ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చిన ఘన చరిత్ర కలిగిన గ్రామం అంతేకాకుండా ప్రపంచ పటంలో ఓబులవారిపల్లి మండలం. మంగంపేట ముగ్గురాయికి పెట్టింది పేరు అదే విధంగా ఈ మండలం నుంచి ఎంతోమంది మేధావులు ప్రతిభావంతులు ఘనతకు ఎక్కారు ఎంతో మంది మేధావులను కన్న భూమి ఓబులవారిపల్లి మండలం పేరు గొప్ప ఊరు దిబ్బ అని సామెతకు నేడు నిలువెత్తు నిదర్శనంగా మారుతుందని విమర్శలు లేకపోలేదు ఎటు చూసినా చెత్తాచెదారం అపరశుభ్రతతో దర్శనమిస్తూ ఉంటే పలువురు మేధావులు పెద్దలు విమర్శనాస్త్రాలు గుర్తిస్తున్నారు అధికారులు పలు మార్లు చెత్త వేయొద్దని చెబుతున్న అదేమీ మాకు సంబంధం లేదంటూ చెత్తా చెదారం పురవీధులలో వేస్తూ పట్టినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజానీకంపై పలువురు అధికారులు కూడా మండిపడుతున్నారు ఏది ఏమైనా పారిశుద్ధ్యం పడకేసిందనే చెప్పవచ్చు ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు చెత్తాచెదారం వేసేవారిపై కఠినంగా వ్యవహరించకపోతే వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి అసలే శీతాకాలం ఆపై అపరశుభ్రత ఉండడంతో ప్రజలు అనారోగ్యానికి గురికాక తప్పదని పలువురు అంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి నోటీసులు జారీ చేసి అపరిశుభ్రత ఉన్నచోట పారిశుద్ధ్య పనులు చేపట్టి చెత్తకుండీలను కూడా ఏర్పాటు చేయాలని కోరారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**బద్వేలు, ఆగస్టు 23 (ప్రభాతవార్త):**

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆర్డీవో చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలు పేర్కొన్నారు. ప్రతి నెలా 3వ శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని కోటవీధిలోని జిల్లా పరిష త్ హైస్కూల్ నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు వివిధ శాఖ అధికాయలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించడం, మంచినీటి ట్యాంకులను శుభ్రపరుచుకోవడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు అర్బన్ సీఐ లింగ సప్ప తహశీల్దారు ఉదయభాస్కర్ రాజు, వైద్య సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గాలివీడు విద్యార్థికి డీఎస్సీలో 47వ ర్యాంక్



**గాలివీడు, ఆగస్టు 23(ప్రభాతవార్త):**

డీఎస్సీ 2025 ఫలితాలలో గాలివీడు విద్యార్థి పొడిదాసరి సురేష్‌కుమార్ ఎస్జీటీ విభాగంలో 47వ ర్యాంకు సాధించాడు. పట్టణంలోని సలాదివాండ్లపల్లిలో ఉండే పొడిదాసరి గంగులు, అమ్ములు దంపతుల కుమారుడు సురేష్‌కుమార్ కష్టపడి చదివి రెండవ ప్రయత్నంలో అత్యుత్తమ ర్యాంకు సాధించి టీచర్ పోస్టును కైవసం చేసుకున్నాడు. పదవ తరగతి వరకు స్థానికంగా ఉన్న శ్రీ సుధా ఉన్నత పాఠశాలలో చదివిన సురేష్ ఇంటర్, టీటీసీ రాయచోటిలోని ప్రభుత్వ కళాశాలల్లో పూర్తి చేశాడు. తండ్రి తిరిగిరాని లోకాలకు పోయినా, తల్లి గల్ఫ్ దేశాలకు వెళ్లి కష్టపడి తనను చదివించిందని గుర్తుకు చేసుకున్నాడు. తన కుటుంబసభ్యుల ప్రోత్సాహంతోనే ఇంతటి ఘనవిజయాన్ని సాధించానని ఆయన హర్షం వ్యక్తం చేశాడు.

## నిరుపేదల కడుపు నింపడమే అన్న క్యాంటీన్ ధ్యేయం

**ప్రొద్దుటూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని నిరుపేదల కడుపు నింపుడమే అన్న క్యాంటీన్ చేయమని అందుకే కూటమి ప్రభుత్వం 5 రూపాయలకే భోజన సదుపాయం కల్పిస్తోందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి తెలిపారు. శనివారం ఆయన స్థానిక టిబి కాంప్లెక్స్ పక్కన ఉన్న అన్న క్యాంటీన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించి, సౌకర్యాలు ఎలా ఉన్నాయి, భోజనం బాగా పెడుతున్నారా లేదా, ఆహార నాణ్యతలో లోపం ఏమన్నా ఉందా అని అక్కడ భోజనం చేసే పేదలతో మాట్లాడుతూ ఆహార నాణ్యతలో లోపాలు ఉన్నా, ఇక్కడ భోజనం చేసే పేదవారికి మంచి నీరు అందుబాటులో లేకున్నా, సౌకర్యాలు సరిగా లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులకు, అన్న క్యాంటీన్ సిబ్బందికి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే మొదట కేవలం 5 రూపాయలకే పేదలకు కడుపు నింపే అన్న క్యాంటీన్ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని అక్కడ భోజనం చేసే పేదలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కొండయ్య , 5 వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర వికలాంగుల మాజీ డైరెక్టర్ సిద్దయ్య, నాయకులు నంద్యాల హరినాథ్ రెడ్డి, రామాంజనేయులు రెడ్డి, బూతురు వెంకట్రామి రెడ్డి, మున్సిపల్ అధికారులు, అన్న క్యాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా వడి బియ్యం కార్యక్రమం



**బద్వేల్ అర్బన్ ఆగస్టు 23 ప్రభాతవార్త :**

బద్వేలు పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్దన్ రావు, సెక్రెటరీ బచ్చు నాగేశ్వరరావు మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది. అలాగే సాయంత్రం స్వామివారి సన్నిధిలో పలువురు మహిళలు ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలిస్ మరియు వడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని డిప్పు ద్వారా పేరు వచ్చిన వారికి తులసి సుబ్బారావు సతీమణి వరలక్ష్మి కుటుంబ సభ్యుల సహకారంతో వడి బియ్యం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం జరిగింది, ఇందుకు ప్రతి వారం వడిబియ్యం కార్యక్రమానికి సహకరిస్తున్న తులసి సుబ్బారావు సతీమణి వరలక్ష్మి కుటుంబ సభ్యులకు పలువురు మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేర్ల కళ్యాణి, బచ్చు నాగలక్ష్మి. బండారు సుబ్బరత్నమ్మ. గుబ్బా కళావతి. వల్లంకొండు లక్ష్మీ శ్యామల, తులసి సుధామని, చిన్ని సుభాషిణి, యాదాల సుధారాణి, ఓలేటి శైలజ, కొంజేటి లక్ష్మి, మదల్ల పల్లె కళ్యాణి, తులసి కాజారాణి, మునగ పద్మావతి, నూతి పుష్పలత, బైసాని విజయ కుమారి, తోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న రికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలి



**కడప, ఆగస్టు 23, ప్రభాతవార్త :**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు పేర్కొన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కె.నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పరిసరాలు పరిశుభ్రత, కీటక జనిత వ్యాధులు, వర్షాకాలంలో వచ్చే వ్యాధులను నివారించుటకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అందులో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం చుట్టూ దోమలను నిర్మూలించుటకు స్ప్రేయింగ్ చేయించారు. చుట్టూ పరిసరాలను పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వర కుమార్, డాక్టర్ రవి బాబు, డాక్టర్ శశిభూషణరెడ్డి, డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, మనోరమ డిఎంవో, డి.భారతి డెమో మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత బస్సును మహిళలు వినియోగించుకోవాలి



**దువ్వూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిందని దీనిని మహిళలు వినియోగించుకోవాలని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరు నుండి వయా కామనూరు మీదుగా ప్రొద్దుటూరుకు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు సౌకర్యం ఉన్నా ఈ రహదారిన ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రొద్దుటూరు డిపో మేనేజర్ తో మాట్లాడి ఈ బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. దువ్వూరు నుండి ఆసుపత్రులకు ఇతర పనులకు వెళ్లే మహిళలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టౌన్ ఇంచార్జ్ రాంబాబు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రావణమాసం పూజా కార్యక్రమం

**బద్వేలు, ఆగస్టు 23, ప్రభాతవార్త**



గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు శ్రావణ మాసం ప్రారంభంతో ఐదవ చివరి శనివారం అమావాస్య సందర్భంగా వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణ పలు రకాల కూరగాయలతో, ప్రత్యేకంగా కరివేపాకు తో ప్రత్యేక అలంకరణలో స్వామి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ శ్రావణమాసంలో స్వామివారికి అంగరంగ వైభవంగా పలు రకాల విశేష పూజలు నిర్వహించామని, ముఖ్యంగా అమావాస్య రోజున శనివారం కావున స్వామివారికి విశేష పూజ కార్యక్రమం నిర్వహించి ఈ యొక్క శ్రావణ శనివార అమావాస్య చాలా అరుదుగా వస్తుందని ఇటువంటి రోజున స్వామివారిని దర్శించుకోవడం వలన పితృశాప దోషాలు తొలగిపోయి, ఏలినాటి శని దోషాలు కూడా తొలగిపోతాయని ఎంతో ప్రగాఢమైనటువంటి నమ్మకంగా పురాణ కాలం నుంచి భావిస్తున్నారు., తదుపరి స్వామి వారిని దర్శించడం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది, అన్నదాన కార్యక్రమానికి రాజుపాలెం గ్రామనికి చెందిన వెలిగేళ్ల ప్రముఖ ఉద్యోగి రాజేంద్ర వర్మ సతీమణి నాగ హర్షవర్ధనిలు సహకరించారు.

## వివాహిత భర్తతో శృంగారానికి నిరాకరిస్తే విడాకులకు అర్హురాలే

**(బాంబే హైకోర్టు తీర్పు)**

**బద్వేలు లీగల్, ఆగష్టు 23 ప్రభాతవార్త :**

వివాహం తరువాత భార్య భర్తతో శృంగారానికి నిరాకరించడం కూడా విడాకులకు కారణం కావొచ్చని బాంబే హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రేవతి మోహితే డెరే, జస్టిస్ నీలా గోఖలేల ధర్మాసనం తీర్పునిచ్చింది. ఇది భర్త పట్ల క్రూరత్వానికి సమానమని పేర్కొంటూ ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ భార్య వేసిన పిటీషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. భర్తతో శారీరక సంబంధాన్ని తిరస్కరించడం అతనికి వివాహేతర సంబంధం ఉందని అనుమానం విడాకులకు కారణం కావచ్చని పేర్కొంటూ దీనికి ముందు విడాకుల కేసులో ఫ్యామిలీ కోర్టు భర్తతో శారీరక సంబంధానికి నిరాకరించడం అతనికి వివాహేతర సంబంధం ఉందని అనుమానించడంతో విడాకులను మంజూరు చేసింది. అయితే ఫ్యామిలీ కోర్టు ఆదేశాలను మహిళ హైకోర్టులో అప్పీలు చేయగా సదరు మహిళకు చుక్కెదురైంది. ఈ కేసులో ఫ్యామిలీ కోర్టు ఉత్తర్వులను హైకోర్టు ధర్మాసనం సమర్థిస్తూ సదరు మహిళ తన భర్త పట్ల క్రూరత్వంతో వ్యవహరించిందని ధర్మాసనం పేర్కొంది. ఫ్యామిలీ కోర్టు ఆదేశాలను తిరస్కరించాలని, తనకు నెలకు లక్ష రూపాయలు భరణంగా ఇవ్వాలని సదరు మహిళ కోర్టును కోరగా దీనిని ధర్మాసనం తిరస్కరించింది. 2013 లో ఈ జంటకు వివాహం కాగా 2014 నుండి వీరిరువురూ విడివిడిగా వుంటూ 2015 లో విడాకుల కొరకు భర్త పూణే ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించాడు. మరో వైపు సదరు మహిళ కూడా అత్త మామలు వేధిస్తున్నారంటూ భర్తపై ఓ కేసును బనాయించింది. భర్త తన పిటీషన్‌లో తన భార్య అయిన సదరు మహిళ శృంగారానికి నిరాకరించడం, అనుమానించడం కుటుంబము, స్నేహితుల ముందు ఇబ్బందిపెట్టడం వల్ల భర్త తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడని పేర్కొన్నాడు. తన భార్య తనను వదిలి తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళినట్లు తెలిపాడు. ఈ జంట మధ్య వివాహం విచ్చిన్నమైనదని, మళ్ళీ కలిసి వుండేందుకు అవకాశాలే లేవని భావించిన ధర్మాసనం సదరు మహిళ యొక్క పిటీషన్‌ను తిరస్కరిస్తూ ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ విడాకులకు అర్హత వుందని తెలుపుతూ ఈ తీర్పును వెలువరించింది. (పిఎబి ఎదిరి ఎఆర్‌బి ఫ్యామిలీ కోర్టు అప్పీల్ నెం.53/2021)

## స్వామివారికి ప్రత్యేక పూజలు



**రామసముద్రం.ఆగస్టు 23 ప్రభాతవార్త**

రామసముద్రం మండలం లోని పెద్దకురప్పల్లె గ్రామం తిరుమలరెడ్డిపల్లె లో కొలువైన ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు వి. కె రాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం ఆలయ శుద్ధి చేసి స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు,తమలపాకుల తోరణం, పలు రకాలు పుష్పాలు తో శ్రీ వీరాంజనేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అనంతరం మహా మంగళహారతి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.స్వామివారిని శకుంతలమ్మ, కళావతమ్మ,రిటైడ్ కండక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, వెంకరత్నమ్మ దంపతులు స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామిదర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం



**పెనగలూరు ఆగస్టు 23 ప్రభాతవార్త**

మండలంలోని నాగిరెడ్డిపల్లి సమీపానగల గొలగమూడి వెంకయ్య స్వామి సిద్ధాశ్రమంలో ఆశ్రమ ధర్మకర్త ఎడమళ్ళ బుజ్జి రెడ్డి స్వామి అధ్యక్షతన శనివారం నుండి వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి దేవాలయంలో ఇండ్లూరు సత్తుపల్లి పెనగలూరు ఓబులి గ్రామాలకు చెందిన కళాకారులచే తాళ భజన కార్యక్రమంలో భక్తి గీతాలాపన కార్యక్రమాలు జరిగాయి మధ్యాహ్నం ధర్మకర్త బుజ్జీ రెడ్డి స్వామి అధ్యక్షతన భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నాగిరెడ్డిపల్లి పెనగలూరు గ్రామాలకు చెందిన పలువురు భక్తులు స్వయంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త**

టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణంలో గత నాలుగేళ్లుగా ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నదానం నిర్వహించడం, ఇందుకోసం ఆయన మంచి నాణ్యత కలిగిన భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆయన మరింత కాలం పేదలకు సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కా

## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

**పీలేరు ఆగస్టు 23 ప్రభాతవార్త:**

స్థానిక కోర్టు ఆవరణలో సెప్టెంబర్ 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని 11వ అదనపు జిల్లా జడ్జి ఎ. మహేష్ అన్నారు. శనివారం స్థానిక ఏడీజే కోర్టులో పోలీస్, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాల కేసులు. చెక్ బౌన్స్ కేసులు. మెయింటెనెన్స్ కేసులు. సివిల్ కేసులు ఎన్ఐ యాక్టు కేసులు లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని కోరారు. కక్షిదారులను పిలిపించి లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకునేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ మెజిస్ట్రేట్ జడ్జి మురళి, ఏపీపీ శారద. సీఐ యుగంధర్, నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు పాల్గొన్నారు.

